ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.04..2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. 10 సంవత్సరాల పాలనలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశం లోని ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయల్లో భాగస్వామ్యం ఏమిచ్చారని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గోంటారు.

3. పార్లమెంట్ ఎన్నికల్లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ , సమన్వయంతో పనిచేయాలని డీజీపీ రవిగుప్తా పోలీసు అధికారులకు సూచించారు.

4. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు రేపటి నుంచి వేసవి సెలవలు ప్రకటించారు.

PONNAM ON MODI

దేశ వ్యాప్తంగా జరిగిన మొదటి దశ పోలింగ్ చూసిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి విజయం పై భయం పట్టుకుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన ఈ రోజు కరీంనగర్ లో విలేకరులతో మాట్లాడుతూ ..... మొదటి దశ పోలింగ్ సరళి చూసిన ప్రధాన మంత్రి కాంగ్రెస్ పార్టీ పై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారని ..... కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ లొ భాగంగా దేశ వ్యాప్తంగా కులగనణ చేస్తామని ప్రకటించడతో ప్రధాని అంతటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ పై నిందలు వేస్తున్నారు అని మంత్రి విమర్శించారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశం లోని ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయల్లో భాగస్వామ్యం ఏమిచ్చారు అని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

PTC KRMNR

CM REVANTH REDDY TOUR

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ మధ్యాహ్నం మద్దూరు మండల కేంద్రంలో జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలోపాల్గొంటారు. అనంతరం తిమ్మాజీ పల్లి గ్రామంలో జరిగే బావాజీ జాతరకు హాజరవుతారు. సాయంత్రం నాలుగు గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా , బిజినపల్లి మండల కేంద్రంలో జరిగే నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభ కాంగ్రెస్ జన జాతర సభలో పాల్గొంటారు. కాగా......

ఈరోజు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి మూడో విడత నామినేషన్ దాఖలు చేశారు.

PTC NGRKRNL

DGP RAVI GUPTA

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, సమన్వయంతో పనిచేయాలని డీజీపీ రవిగుప్తా పోలీసు అధికారులకు సూచించారు. ఆయన నిన్న తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని చెన్నాపురం, పూసగుప్ప, ఉంజుపల్లి బేస్ క్యాంపులను సందర్శించారు. సరిహద్దు క్యాంపుల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిషేధిత సీపీఐ మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని డీజీపీ చెప్పారు. హింసాత్మక ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సారపాక చేరుకున్న డీజీపీ ఆయా జిల్లాల ఎస్పీలతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులను సమన్వయం చేసుకుంటూ పటిష్ఠ చర్యలు చేపట్టాలని, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకోవాలని , పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయాలని డీజీపీ పోలీసు అధికారులకు సూచించారు.

పిటిసి, ఖమ్మం

BRS MLC KAVITHA CASE

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై తీహార్ జైలులో ఉన్న బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగుస్తుంది. దీంతో దర్యాప్తు సంస్థల అధికారులు ఈరోజు కవితను కోర్టులో హాజరు పరుస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈడీ కేసులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై విచారణ జరగనుంది. సీబీఐ కేసులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మే 2 వ తేదీ కావేరి భవేజ ధర్మాసనం తీర్పును వెలువరించనుంది.

DESK

MHBD Constituency

తెలంగాణాలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల నియోజక వర్గాల సమాచార ధారావాహికలో భాగంగా ఈ రోజు మహబూబా బాద్ నియోజక వర్గం గురించి తెలుసుకుందాం. రాష్ట్రంలో అత్యధికంగా ఆరు షెడ్యూల్డ్ తెగల రిజర్వ్ డ్ స్థానాలున్న లోక్ సభ నియోయజకవర్గం ఒక్క మహబూబాబాద్ నియోజకవర్గం అని చెప్పవచ్చు. ములుగు, భద్రాచలం, వరంగల్, మహబూబాబాద్, పినపాక, ఇల్లందు, నర్సంపేట శాసనసభ సెగ్మెంట్లు ఈ నియోజకవర్గం పరిధిలో ఉండగా , నర్సంపేట్ మినహా అన్నిటినీ ST లకే కేటాయించారు. మహబూబాబాద్ లోక్ సభ నియోజక వర్గం గురించి మా విలేకరి పురుషోత్తం మరింత సమాచారం అందిస్తారు.

Voicecast: 1965 తర్వాత అంతర్థానం అయిన మహబూబాబాద్ లోక్ సభ నియోజకవర్గం , 2008 లో మళ్ళీ ఆవిర్భవించింది. ఇంతవరకు ఉప ఎన్నిక సహా నియోజకవర్గంలో ఆరు సార్లు జరిగిన ఎన్నికల్లో నాలుగు సార్లు కాంగ్రెసు , రెండు సార్లు BRS గెలిచాయి. నియోజక వర్గం మళ్ళీ ఏర్పడ్డాక 2009లో జరిగిన మొదటి ఎన్నికలో పోరిక బలరాం నాయక్ కాంగ్రెసు తరఫున గెలిచి కేంద్రంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్రం ఏర్పడ్డాక 2014లో ఈ స్థానాన్ని TRS అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ , ఆ తర్వాత, గత 2019 ఎన్నికల్లో ఆ పార్టీకే చెందిన మాలోత్ కవిత గెలుచుకున్నారు. సిట్టింగ్ సభ్యులు మాలోత్ కవితను మళ్ళీ BRS బరిలోకి దింపింది. గతంలో TRS నుంచి లోక్ సభలో ప్రాతినిధ్యం వహించిన అజ్మీరా సీతారాం నాయక్ ఇటీవల BJP లో చేరి ఆపార్టీ నుంచి పోటీకి దిగారు. మూడు ప్రధాన పార్టీల నుంచి

ముగ్గురు మాజీ MPలు పోటీ పడటంతో మహబూబాబాద్ త్రిముఖ పోటీ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. మరోవైపు ప్రధానపార్టీల అగ్ర నాయకుల రాకతో ప్రచారం ఊపందుకుంది. నియోజక వర్గంలో 15 లక్షల మంది పైగా ఓటర్లుండగా , వీరిలో 51 శాతంపైగా మహిళలుండటంతో నియోజకవర్గంలో మహిళా ఓటర్ల పాత్ర నిర్ణాయకం కానుంది.

----PTC మహబూబాబాద్

UTTAMLUMAR REDDY ON RATION CARDS

లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డులు అందజేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఆయన నిన్న నల్లగొండ జిల్లా హాలియాలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గోన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నెల్లికల్లు ప్రాజెక్టు 200 కోట్ల రూపాయలు కేటాయించి, రెండేళ్లలో పూర్తి చేసి 7 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.

DESK

CEO VIKAS RAJ..C VISIL

C విజిల్ మొబైల్ ఆప్ ద్వారా ఎన్నికల నియమావళి ఉల్లంఘునలపై ఎన్నికల సంఘానికి ప్రజలు నిర్భయంగా ఫిర్యాదులు చేయవచ్చనీ , ఫిర్యాదు చేసిన వారి గుర్తింపును రహస్యంగా ఉంచుతామని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘినలకు సంబంధించి ప్రజలు ఎవరైనా ఫిర్యాదులు చేయవచ్చనీ ఆయన చెప్పారు. ఆయనీ రోజు ఆకాశవాణి కేంద్రంలో ప్రత్యకంగా మాట్లాడుతూ , సి విజిల్ ఆప్ ద్వారా అందించే ఫిర్యాదులను ఎన్నికల అధికారులు తప్పనిసరిగా 100 నిమిషాల లోపు హాజరవుతారని పేర్కొన్నారు.

----MSL

INTERMEDIATE RESULTS

ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల ఫలితాలను రేపు ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రుతి ఓజా ఒక ప్రకటనలో

తెలిపారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను అధికారికంగా విడుదల చేస్తారని ఆమె పేర్కొన్నారు. ఫలితాలు tsbie. cgg. gov. in లేదా results. cgg. gov. in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు.

DESK

SCHOOL SUMMER HOLIDAYS

రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు రేపటి నుంచి వేసవి సెలవలు ప్రకటించారు. పాఠశాలలు తిరిగి జూన్ 11న ప్రారంభమవుతాయి. రాష్టంలోని అన్ని రకాల మేనేజ్మెంట్ల పరిధిలోని బడులకు ఇది వర్తిస్తుందని పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరంలో చివరి వర్కింగ్ డే అయిన ఈరోజు మంగళవారం పరీక్షల ఫలితాలను టీచర్లు స్కూళ్లలో ప్రకటిస్తారు.

DESK

HYD HANUMAN SOBHA YATRA

హైదరాబాద్ లో హనుమాన్ శోభాయాత్ర ఈరోజు ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. గౌలిగూడలోని రామమందిరం నుంచి మొదలైన శోభాయాత్ర 12 కిలోమీటర్లు కొనసాగి సికింద్రాబాద్ తాడ్ బండ్ హనుమాన్ టెంపుల్ దగ్గర ముగుస్తుంది. శోభాయాత్రకు 10 వేల మంది పోలీసులతో భద్రత కల్పించినట్టు హైదరాబాద్ పోలీసుకమీషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి తెలిపారు. 450 సీసీ కెమెరాలతో నిఘా పెట్టామన్నారు.

DESK

KONDAGATTU HANUMAN JATARA COLLECTOR

జగిత్యాల జిల్లా కొండగట్టులో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మాల విరమణ కోసం హనుమాన్ స్వాములు భారీగా తరలివచ్చారు. భక్తుల కు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈనెల 22న ప్రారంభమైన హనుమాన్ జయంతి వేడుకలు రేపటితో ముగుస్తాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఏర్పాట్లు చేశామని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా చెప్పారు.

PTC JGL